# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక




## గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

2

సంపుటి : 01 | సంచిక : 294 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 03 అక్టోబర్ 2026 | పేజీ :4



## బహుజన వీరుల చరిత్రను
# వెలికితీయడమే మా ధ్యేయం

- మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు
- ఘనంగా నల్ల నర్సింహులు శత జయంతి వేడుకలు

4లో




## మహనీయుల ఆశయాలన ఆచరణే
# నిజమైన నివాళి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను కార్యాచరణలో ఆచరించడమే వారికిచ్చే నిజమైన నివాళి అని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 157వ గాంధీ జయంతి, 122వ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, డీబీసీడబ్ల్యూఓ ఎన్.ఎల్. నరసింహారావులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, నైతికత ప్రభుత్వ ఉద్యోగుల పనితీరులో భాగం కావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఫైళ్లను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పడం కూడా ఒక రకమైన హింసేనని, ముఖ్యంగా దివ్యాంగులు, వితంతువులు, పేదల సమస్యలను సానుభూతితో, సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, ఆస్తుల ఆక్రమణలను గుర్తించి తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతను బాధ్యతాయుతంగా, నైతిక విలువలకు లోబడి ఉపయోగించాలని, స్థానిక సంస్థలను బలోపేతం చేయడంతో పాటు కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ బెన్షాలోం మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సర్వోదయ, అహింసా మార్గాలు అన్ని తరాలకూ మార్గదర్శకాలని పేర్కొన్నారు.

### క్రీడాకారులకు సన్మానం

12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 2 స్వర్ణాలు, 4 రజత పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు జి. సునిత్ కుమార్, ఎం. అక్షయ సింధు, ఎస్. సమన్విత, కోచ్ టి. రంజిత్ కుమార్ లను కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక
శనివారం, 03 అక్టోబర్ 2026
Mana Chourasta


# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడారు. 2023 నవంబర్ నాటికి పట్టభద్రులైన విద్యావంతులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గెలిచినా నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కూడా చెల్లించలేని స్థితిలో ఉంటే, గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కేంద్ర నిధులతో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆరుట్ల దశమంత రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, బల్ల శ్రీనివాస్, బొజ్జపల్లి సుభాష్, తోకల ఉమారాణి, ఐలోని అంజిరెడ్డి, పల్లె కుమార్, రంగు రాములు, బూరుగు సురేష్ గౌడ్, చింతకింది సంతోష్, జీవన జ్యోతి, పెద్దోజు జగదీష్, ఎలబోయిన హరీష్, కళ్యాణి, ఉమాదేవి, స్వప్న, రమాదేవి, దూసరి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మద్దూరులో ఘనంగా గాంధీ జయంతి

**మద్దూరు, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూరు మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మారెళ్ళ రెడ్డి ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలో వెలిసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోయిన శ్రీనివాస్, మద్దూరు మండల ఉపాధ్యక్షులు జీడికంటి సురేష్, తోడంగుల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, PACS డైరెక్టర్ కాటం బాలయ్య, కార్యదర్శి ఇక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, చిలుక రాంబాబు, ఒగ్గు రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుందరగిరి బాలకృష్ణ, మద్దూరు టౌన్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు రాజు గౌడ్, నర్సాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్యాల బాబు, లగ్నూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పూల కనకయ్య, వార్డు మెంబర్ ఎర్రబచ్చల శ్రీకాంత్ తో పాటు మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం : పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** జాతిపిత మహాత్మా గాంధీ సేవలు, స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి, సహనం వంటి గొప్ప విలువలను అందించిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా నిత్య జీవితంలో ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.



# ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు దర్పణం 'నా జీవన ప్రయాణం'

**జనగామ, మన చౌరాస్తా :** డాక్టర్ మాచర్ల రాములు ఆత్మకథ 'నా జీవన ప్రయాణం' పుస్తకం ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు అద్దం పడుతుందని విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సిహెచ్. బలరాం అన్నారు. జనగామలో సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బలరాం మాట్లాడుతూ.. మాచర్ల రాములు వృత్తిలో ఏలాంటి మచ్చ లేకుండా పనిచేసి, కుటుంబ అనుబంధాలు, గ్రామ చరిత్రను మేళవిస్తూ ఈ పుస్తకాన్ని రావడం అభినందనీయమన్నారు. పుస్తకాన్ని పరిచయం చేసిన విశ్రాంత లెక్చరర్ శ్రీభాష్యం విష్ణుచరణ్ మాట్లాడుతూ.. రాములు జీవిత విశేషాలు, కుటుంబ ఐక్యత ముందుతరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఓయూ పూర్వ వీసీ ఆచార్య డి. రవీందర్ మాట్లాడుతూ ఆయన వ్యక్తిత్వం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం మాచర్ల రాములుజనమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మిత్రులు పాల్గొన్నారు.




# చిటకోడూరులో రైతులకు పత్తి ఇన్‌పుట్స్ పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చిటకోడూరు రైతు వేదికలో సర్పంచ్ కూకట్ల యాదగిరి ఆధ్వర్యంలో 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' (MCP) కింద 15 మంది రైతులకు పత్తి సాగు ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ గిరిరాజు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పత్తి సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు, దగ్గర దగ్గరగా మొక్కలు నాటే పద్ధతి (Closer Spacing) పాటించడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సూచించిన మోతాదులోనే పురుగుమందులు, పోషకాలు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి వద్ద శనివారం రోగుల బంధువులకు, పేదలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూనెముంతల వెంకటనర్సమ్మబుచ్చయ్య, నూనెముంతల జయలక్ష్మివీరస్వామి, నూనెముంతల సోమనర్సయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ.. దేశంలో ఆకలి చావులు లేని సమాజాన్ని నిర్మించడమే ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ప్రజలు, యువత తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు లేదా జ్ఞాపకార్థ రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, సభ్యులు ఎండీ అఫ్రోజ్, సిద్ధిరాల చందు, పిట్టల కృష్ణ, కొయ్యడ విశ్వ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డబోయిన మధు తాత రెడ్డబోయిన నర్సయ్య (85) మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ నాయకులు నర్సయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సర్వాల నర్సింగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బనుక ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్, గ్రామ శాఖ అధ్యక్షుడు తుపాకుల రాములు, సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ, శంకరయ్య, నర్సయ్య, రవీందర్, కమలాకర్ పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ముల్కనూర్ సహకార సంఘం ఆదర్శం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందుతున్న 18 దేశాలకు చెందిన ప్రభుత్వ, పోలీసు అధికారులు, పాత్రికేయులు శుక్రవారం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సంఘాన్ని సందర్శించారు. డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘం ఆవిర్భావం, ప్రారంభ దశలో ఎదురైన సవాళ్లు, రైతుల విశ్వాసంతో సాధించిన అభివృద్ధి, ప్రస్తుతం రైతులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ ప్రణాళికలను దృశ్య శ్రవణ ప్రదర్శన ద్వారా ప్రతినిధులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి నమూనాలను పరస్పరం తెలుసుకునేందుకు అంతర్జాతీయ అధ్యయన, అనుభవ మార్పిడి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ముల్కనూర్ సహకార సంఘం విజయగాథను 18 దేశాల ప్రతినిధులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం గర్వకారణమన్నారు. భారతదేశంలోని విజయవంతమైన సంస్థలను ప్రపంచానికి పరిచయం చేసే అంతర్జాతీయ అనుభవ మార్పిడి కార్యక్రమానికి ముల్కనూర్ సహకార సంఘాన్ని ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.

ప్రతినిధులు సంఘంలోని వివిధ విభాగాలను పరిశీలించి రైతులకు అందిస్తున్న సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, విలువ జోడింపు తదితర కార్యక్రమాలను తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ మహిళా సహకార డెయిరీని సందర్శించారు. డెయిరీ జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి పాల సేకరణ నుంచి ప్రాసెసింగ్, నాణ్యత నియంత్రణ, విక్రయాల వరకు డెయిరీ నిర్వహణ విధానాన్ని వివరించారు. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతలో సహకార డెయిరీ పోషిస్తున్న పాత్రను వివరించారు. ముల్కనూర్ సహకార సంఘం ప్రస్థానాన్ని తెలుసుకున్న విదేశీ ప్రతినిధులు అభినందించారు. చిన్న గ్రామంలో ప్రారంభమైన సహకార ఉద్యమం తరతరాలుగా రైతుల విశ్వాసాన్ని సంపాదించుకుని గ్రామీణ ప్రజలకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించే బలమైన సంస్థగా ఎదగడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యం, పరస్పర విశ్వాసం, సమర్థవంతమైన నిర్వహణతో ముల్కనూర్‌లో ఏర్పడిన సహకార వ్యవస్థ తమను ఆకట్టుకుందని తెలిపారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతున్న ఈ రెండు వారాల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమంలో అల్జీరియా, భూటాన్, కంబోడియా, ఈక్వెడార్, ఫిజీ, ఘనా, లైబీరియా, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, సియెర్రా లియోన్, శ్రీలంక, టోగో, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, జాంబియా, జింబాబ్వే దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# మహాత్మా గాంధీ సేవలు మరులేం..



**జనగామ, మన చౌరాస్తా :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి* సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్, పీసీసీ సభ్యులు మరియు యాదగిరిగుట్ట దేవాలయ కమిటీ సభ్యులు డా. లక్ష్మీనారాయణ నాయక్,మున్సిపాలిటీ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి , సుధాకర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, ప్రజాసేవ మార్గాలు నేటికీ దేశానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. గాంధీ మార్గంలో బీజేపీ లాంటి పార్టీ నుండి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె అన్నారు.అధికారం కోసం ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు ప్రశ్నించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు.గాంధీజీ కలలుగన్న సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం, గ్రామ స్వరాజ్యం, ప్రజల సంక్షేమం సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడమే నేటి తరానికి గాంధీజీకి అందించగల గొప్ప నివాళి అని పేర్కొన్నారు. సత్యం, అహింస, ప్రజాసేవ అనే గాంధీజీ మార్గంలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు జనగామ జిల్లా ప్రజల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని డీసీసీ అధ్యక్షురాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, డీసీసీ అధికారప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్, ఎస్సీ విభాగం చైర్మన్ మల్లేష్ మహారాజ్, మైనారిటీ విభాగం చైర్మన్ మాజీద్ అప్సర్, బీసీ విభాగం అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా RTA మెంబెర్ అభి గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఇందిర, మున్ని, యూత్ కాంగ్రెస్ ఆసిఫ్, అలీమ్ భాయ్, శ్రీనివాస్, రాంచందర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు వారి సామాజిక, ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ) జనగామ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) పిలుపు మేరకు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత పట్టణంలోని చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా తరలివెళ్లి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ వెంటనే ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని మరియు వారి వృత్తిపరమైన భద్రతకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జనగామ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పార్నంది వెంకటస్వామి, జిల్లా, మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సంతోష్, శ్రీభాష్యం శేషాద్రి, కొత్తపల్లి కిరణ్, కన్నా పరశురాములు, కెమిడి ఉపేందర్, గణేష్, రాణాప్రతాప్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, సోమేష్, భాస్కర్, సాగర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి సైకిల్ పంపిణీ




**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో, రీజన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమేష్ సహకారంతో శనివారం ఒక పాఠశాల విద్యార్థినికి సైకిల్‌ను పంపిణీ చేశారు. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేందుకు ఈ సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల చదువుకు, వారి అవసరాలకు అండగా నిలవడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు లయన్ రావెల్లి రవి, ట్రెజరర్ లయన్ బుక్కాల శ్రీనివాస్, రీజన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**జనగామ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ సేవాదళ్ జనగామ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయ మల్లేష్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు సత్యనారాయణ, జిల్లా నాయకులు మెంతన కిష్టయ్య, తాండ్రం కమలాకర్, కర్రె రాజశేఖర్, రాపోతుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కనుమరుగైన బహుజన వీరుల చరిత్రను వెలికితీయడమే మా ధ్యేయం

- మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు
- ఘనంగా నల్ల నర్సింహులు శత జయంతి వేడుకలు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల కామ్రేడ్ నల్లా నర్సింహులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన 100వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో, శత జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దోర్నాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన, రాష్ట్ర కార్యదర్శి గునగంటి చంద్రశేఖర్ గౌడ్, మంగళంపల్లి రాజుల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బీసీలలో రాజ్యాధికార కాంక్షను రగిలించి బహుజన రాజ్యాధికారాన్ని సాధించడమే సమితి లక్ష్యమన్నారు. వెట్టి చాకిరీ, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, నల్లా నర్సింహులు అందించిన పోరాట పటిమను భవిష్యత్తు తరాలకు అందించడానికే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సభకు విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ.. మూడు పర్యాయాలు ఉరిశిక్షలు పడినా వెన్నుచూపక, పేదలకు లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన నల్లా నర్సింహులు విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని, అలాగే ప్రధాన విశ్వవిద్యాలయాలకు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా నల్లా అరుణ నేత, సామాజిక ఉద్యమకారుడు, రచయిత పాశం యాదగిరి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం చైర్మన్ (రిటైర్డ్ ఐఏఎస్) చిరంజీవులు, బీసీ ఉద్యమకారుడు ఒట్టె జానయ్య యాదవ్, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ కుల, బీసీ, బహుజన సంఘాల ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. అలాగే మన ఆలోచన సాధన సమితి నాయకులు వడ్డానం శ్రీనివాస్ రావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్సింహ్మా గౌడ్, నర్సింహ్మా బెస్త, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ యాదవ్, మల్లిఖార్జున్ గౌడ్, అధికార ప్రతినిధులు ఆవుల వెంకట్ యాదవ్, మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు దుర్గారాణి, కొంపోజు నరహరి చారి, వితలయ్య గౌడ్, రామేశ్వరం నేత, నక్క కాశీనాథ్ నేత, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, సత్యనారాయణ గౌడ్, సుంచు శ్రీనివాస్ నేత, నాంపల్లి రవి ప్రజాపతి, శ్రీగాధి కృష్ణయ్య నాయీ, సోషల్ మీడియా ప్రతినిధి మహంకాళి సదాశివుడు, కైరంకొండ నర్సింగ్ రావు, పూస రవి గంగపుత్ర, దువ్వల శ్రీకాంత్, పెద్దవూర బ్రహ్మయ్య రజక, రమా ముదిరాజ్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి సింగారం రవీందర్ గంగపుత్ర, రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు గోపి రజక, భగవాన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











## ‘ఓట్ బచావో.. దేశ్ బచావో’
# కార్యాచరణ ఖరారు

### జనగామ డీసీసీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం

**జనగామ, మన చౌరాస్తా :** ‘సేవ్ డెమోక్రసీ వీక్ - ఓట్ బచావో - దేశ్ బచావో’ కార్యక్రమంలో భాగంగా INDIA కూటమి, టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు మోకు కనకారెడ్డి, టీపీసీసీ సభ్యులు, వైటీడీపీ మెంబర్ డాక్టర్ ఎల్. లక్ష్మీనారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓట్ల తొలగింపు, ‘ఓట్ చోరీ’ అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, దాని పరిరక్షణకు అన్ని పార్టీలు సమన్వయంతో పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి నిరంతర పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. అందులో భాగంగా అక్టోబర్ 3న మండల కేంద్రాల్లో INDIA కూటమి భాగస్వామ్య పార్టీల సంయుక్త సమావేశాలు, అక్టోబర్ 5న మండల కేంద్రాల్లో ర్యాలీలు, అలాగే అక్టోబర్ 8న జనగామ జిల్లా కేంద్రంలో INDIA కూటమి ఆధ్వర్యంలో భారీ మహా ర్యాలీ నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, బూడిద గోపి, జోగు ప్రకాష్, ఆది సాయన్న, ఎనగంధుల ఉమాపతి, వేముల మల్లేష్, బడికే ఇందిరా, మాజిద్ అప్సర్, జాయ మల్లేష్, బాల్నే వెంకట మల్లయ్య గౌడ్, నరేంద్ర పవర్ తదితరులు పాల్గొన్నారు.



# 11న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా సదస్సు

### కరపత్రాన్ని ఆవిష్కరించిన వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు

**జనగామ, మన చౌరాస్తా :** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న బీసీ కుల గణన రాజ్యాధికార సాధన అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు కోరారు. స్థానిక కెమిస్ట్రీ భవన్ లో నిర్వహించే ఈ సభలో బీసీల సామాజి,క ఆర్థిక, విద్య, రాజకీయ హక్కులకు చట్టబద్ధమైన ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించాలని పాలకవర్గాలను డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఆయన కెమిస్ట్రీ భవన్ ముందు ఫోరం నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే వీరస్వామి, చిన్న శ్రీకాంత్, లింగేష్ యాదవ్, ఫోరం జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు గద్దె అనిల్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగు రాజశేఖర గౌడ్, ప్రధాన కార్యదర్శి మారగోని సిద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**